క్లుప్తంగా

డీఎస్పీ బాధ్యతల స్వీకరణ



ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డికి మొక్కను అందజేస్తున్న డీఎస్పీ మూర్తి

టెక్కలి: ప్రజల సహకారం, సిబ్బంది సమన్వయంతో టెక్కలి సబ్ డివి జన్ పరిధిలో శాంతి భద్ర తల పరిరక్షణ లక్ష్యంగా పనిచేస్తామని డీఎస్పీగా శుక్రవారం బాధ్యతలు స్వీకరించిన డి.ఎస్.ఆర్. వి.ఎస్.ఎన్.మూర్తి అన్నారు. ఇటీవల ప్రభు త్వం చేపట్టిన బదిలీల్లో భాగంగా శుక్రవారం ఆయన విధుల్లోకి చేరారు. ఈ సందర్భంగా సబ్ డివిజన్ పరిధిలో సీఐలు, ఎస్ఐలు డీఎస్పీ ను మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం డీఎస్పీ మాట్లాడుతూ.. ఇదే టెక్కలి పరిధిలో ఎస్ఐ, సీఐగా పనిచేసిన అనుభవం ఉందన్నారు.

ఎస్పీని కలిసిన డీఎస్పీ

టెక్కలి: జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డిని టెక్కలి డీఎస్పీ డీఎస్ఆర్వీఎస్ఎన్ మూర్తి శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. శాంతి భద్రతల పరిరక్షణ, ప్రజా ఫిర్యాదుల పరిష్కారం, గంజాయి, డ్రగ్స్, మాదక ద్రవ్యాలను అరకట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలపై డీఎస్పీకు ఎస్పీ దిశా నిర్దేశం చేశారు.

విధుల్లో చేరిన బారువ ఎస్సై



హరిబాబునాయుడు

సోంపేట: మండలంలోని బారువ ఎస్సైగా హరిబాబునాయుడు శుక్రవారం విధుల్లో చేరారు. ఇప్పటి వరకూ ఇక్కడ పని చేసిన ఎస్.చంద్రశేఖర్ విజయనగరం బదిలీపై వెళ్లగా.. అక్కడ నుంచి హరిబాబునాయుడు బారువ వచ్చారు. సిబ్బంది నూతన ఎస్సైని కలిసి అభినందించారు.

ముగిసిన రైల్వేఉద్యోగ సంఘాల గుర్తింపు ఎన్నికలు

కాశీబుగ్గ: పలాస రైల్వేస్టేషన్ పరిధిలో ఉన్నటువంటి రైల్వే ఉద్యోగుల సంఘాల గుర్తింపు ఎన్నికలు శుక్రవారంతో ముగిశాయి. స్టేషన్ పరిధిలో ఎస్ఎంఆర్ కార్యాలయంలో నిర్వహించిన ఎన్నికలలో ఇంజినీరింగ్, ఈఎస్ డబ్ల్యూ, లోకో, ఎలక్ట్రికల్ ఆల్ డిపార్టమెంట్ లకు చెందిన 673 మంది ఉద్యోగుల పాల్గొన్నారు. 4, 5, 6 తేదీల్లో ఎన్నికల పక్రియ దేశవ్యాప్తంగా జరుగుతుండగా.. పలాసలో సైతం సందడిగా ముగిసింది. జోనల్ పరిధిలో ఉన్నటువంటి ఈస్ట్ కోస్టు రైల్వే శ్రామిక్ కాంగ్రెస్, ఈస్ కోస్టు రైల్వే శ్రామిక్ యూనియన్ మధ్య పోటీ జరిగింది.

సారా కలిగి ఉన్న వ్యక్తి అరెస్టు

సోంపేట: నాటు సారా రవాణా చేస్తున్న కొరం జిబద్ర గ్రామానికి చెందిన జారు చంద్రశేఖర్ ను అరెస్టు చేసినట్లు ఎక్సైజ్ సీఐ బేబి శుక్రవారం తెలిపారు. చంద్రశేఖర్ నుంచి 17 లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నామన్నారు. దాడుల్లో సోంపేట, ఇచ్ఛాపురం, శ్రీకాకుళం ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

రైతన్నపై విత్తన భారం!





టమాటా, క్యాబేజీ నారుమడి

- విపరీతంగా పెరుగుతున్న విత్తన ధరలు
- ఆర్థిక భారం ఎదుర్కొంటున్న అన్నదాత

సోంపేట:

ప్రస్తుత కాలంలో వ్యవసాయం చేయడం వ్యయ ప్రయాసాలతో కూడిన పని. ప్రకృతి వైపరీత్యాలు, చీడపీడల దాడులతో రైతులు నష్టపోతుంటే.. పుండు మీద కారం పడేటట్లు విత్తన ధరలు ప్రతీ సీజన్‌కు పెరుగుతున్నాయి. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇచ్ఛాపురం నియోజకవర్గంలో ఖరీఫ్ సీజన్‌లో సుమారు 45 వేల ఎకరా ల్లో వరి పంట సాగు చేయగా, రబీ సీజన్‌లో సుమా రు 20 వేల ఎకరాల్లో వివిధ పంటల సాగుకు రైతు లు సన్నద్ధం అవుతున్నారు. కంచిలి, సోంపేట, ఇచ్ఛాపురం మండలాల్లో కూరగాయలు, ఆకుకూర లు, అపరాలు, వేరుశనగ పంటల సాగుపై రైతులు మక్కువ చూపుతారు. కవిటి మండలంలో వరి పంటకు ప్రాధాన్యం ఇస్తారు. రబీ సీజన్‌లో మంచి దిగుబడులు వచ్చి కష్టాలు తీరాలని కోరుకుంటూ సాగుకు సన్నద్ధం అవుతున్నారు.

ధరలను పరిశీలిస్తే..

సోంపేట, కంచిలి, ఇచ్ఛాపురం మండలాల్లో సుమారు నాలుగు వేల ఎకరాల్లో రబీసీజన్‌లో టమాటా, బెండ, వంకాయ, కాలీఫ్లవర్, క్యాబేజీ, మిరప తదితర పంటలు సాగు చేస్తున్నారు. వీటి విత్తన ధరలు పరిశీలిస్తే.. గత సంవత్సరం టమాటా సెమినిస్ కంపెనీ సాక్ష్యం పది గ్రాముల విత్తనం ప్యాకెట్ రూ. 330 ఉండగా ప్రస్తుతం 400 రూపాయలకు చేరుకుంది. ఎకరం సాగుపై రైతుకు అదనంగా వెయ్యి రూపాయల భారం పడింది. బెండ నామ్‌ధార్ విత్తనం వంద గ్రాముల ప్యాకెట్ 420 రూపాయలు ఉండగా ప్రస్తుతం రూ. 500కు చేరుకుంది. మిరప పది గ్రాముల వి.ఎన్.ఆర్.305 రకం రూ. 390 నుంచి 500 రూపాయలకు పెరిగింది. వీటితో పాటు కాలీఫ్లవర్, క్యాబేజీ, వంకాయ తదితర విత్తన ధరలు పెరిగినట్లు రైతులు చెబుతున్నారు.

పెరిగిన అపరాల విత్తన ధరలు



కాయగూరల విత్తన ప్యాకెట్లు

రబీ సీజన్‌లో సాగు చేస్తున్న అపరాల విత్తనాల ధరలను ప్రభుత్వం పెంచడంతో రైతులపై అదనపు భారం పడింది. ప్రస్తుతం కూలీల రేట్లు, ఎరువులు, పురుగు మందుల ధరలు పెరగడంతో ఇబ్బందులు పడుతున్న రైతులకు తాజాగా విత్తన ధరలు పెరగడంతో పెట్టుబడి మరింత పెరిగింది. పెసర విత్తనాలు కిలోకు 13 రూపాయలు, మినుము నాలుగు కిలోల ప్యాకెట్‌కు సుమారు 20 రూపాయల వరకు పెరిగింది.

విత్తనాల కోసం అదనంగా పెట్టుబడి పెట్టాల్సి వస్తుందని రైతులు వాపోతున్నారు.

రాయితీపై విత్తనాలు ఇవ్వాలి



ఉద్యాన శాఖ ద్వారా ఈ ప్రాంత రైతులకు అవసరమైన వివిధ రకాల విత్తనాలు గుర్తించి రాయితీపై అందజేసి ప్రభుత్వం రైతుకు దన్నుగా నిలవాలి. విత్తన పెట్టుబడి తగ్గుతుంది. రైతులకు మేలు జరుగుతుంది. బయట మార్కెట్‌లో కొనుగోలు చేస్తున్న విత్తన ప్యాకెట్లలో నాణ్యత ఉండడం లేదు. కూరగాయలు సాగు చేసే రైతులను గుర్తించి ప్రోత్సాహించాలి. అప్పుడే మరికొంతమంది కూరగాయలు, ఆకుకూరలు, అపరాల సాగుపై దృష్టి సారిస్తారు.

–పోకల హేమరాజు, రైతు, జింకిభద్ర

ప్రభుత్వం దృష్టికి సమస్యను తీసుకెళ్లాం



రైతులకు అవసరమైన విత్తనాలను రాయితీపై సరఫరా చేయడానికి ఉన్నతాధికారులు, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాం. కాయగూర పంటలు సాగు చేసే రైతులను గుర్తించి మూడు సంవత్సరాలకు ఒకసారి ప్రోత్సాహకాలు అందజేస్తాం. గత ఏడాది అందించిన రైతులకు కాకుండా ఈ ఏడాది కొన్ని గ్రామాల రైతులకు ఎకరాలకు రూ. ఎనిమిది వేలు చొప్పున ప్రోత్సాహకం అందజేస్తాం.

–మాధవి లత, ఉద్యానశాఖాధికారి, కవిటి

రెవెన్యూ సదస్సులతో భూసమస్యలకు పరిష్కారం

- స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పద్మావతి



కవిటి: నెలవంక సదస్సులో మాట్లాడుతున్న స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పద్మావతి



కంచిలి: బూరగాంలో వినతులు స్వీకరిస్తున్న అధికారులు



పలాస: రంగోయిలో వినతులు స్వీకరిస్తున్న అధికారులు



నందిగాం: బెజ్జిపల్లిలో ఆక్రమణకు గురైన కాలువను పరిశీలిస్తున్న తహసీల్దారు సోమేశ్వరరావు తదితరులు

కవిటి: రెవెన్యూ సదస్సులతో భూసమస్యలకు సత్వర పరిష్కారం లభిస్తోందని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఇచ్ఛాపురం నియోజకవర్గ ప్రత్యేక అధికారిణి పద్మావతి అన్నారు. నెలవంక గ్రామంలో శుక్రవారం రెవెన్యూ సదస్సు నిర్వహించి మాట్లాడారు. 23 మంది రైతులు వివిధ అంశాలకు సంబంధించి పరిష్కారాలను కోరుతూ వినతులు అందించారని తహసీల్దార్ బి.మురళీమోహనరావు తెలిపారు. డీటీ బి.కృష్ణమూర్తి, మండల సర్వేయర్ మల్లికార్జునపాణిగ్రాహి పాల్గొన్నారు.

సోంపేట: బెంకిలి గ్రామంలో అధికారులు సదస్సును నిర్వహించారు. వివిధ సమస్యలపై 42 వినతులు అందాయి. తహసీల్దార్ బి.అప్పలస్వామి పాల్గొన్నారు.

కంచిలి: బూరగాం గ్రామంలో రెవెన్యూ సదస్సు జరిగింది. జెడ్పీటీసీ సభ్యురాలు ఇప్పిలి లోలాక్షి, తహశీల్దార్ ఎన్.రమేష్‌కుమార్, మండల సర్వేయర్ ఎన్.నాగేశ్వరరావు పాల్గొన్నారు. రైతుల నుంచి వినతులు స్వీకరించారు.

వజ్రపుకొత్తూరు రూరల్: ప్రజల సకారంతో భూసమస్యలు పరిష్కారం అవుతాయని ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. మోట్టూరులో జరిగిన రెవెన్యూ సదస్సులో ఆమె మాట్లాడారు. ఆర్డీవో వెంకటేష్, డీటీ మురళీకృష్ణ పాల్గొన్నారు.

పలాస: రంగోయి, వీరభద్రాపురం గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు జరిగాయి. రంగోయిలో మొత్తం 51, వీరభద్రాపురంలో 12 వినతులను అధికారులు స్వీకరించారు. బొడ్డపాడు గ్రామానికి చెందిన కుత్తుం రమణమ్మ మాట్లాడుతూ.. ఎంతో శ్రమ్మించి కొనుకున్న పొలం తన పేరుతో రావడం లేదని ఆవేదన వ్యక్తం చేసింది. తహసీల్దార్ కల్యాణచక్రవర్తి, మండల సర్వేయరు గిరి, ఆర్ఐ ఖగేశ్వరరావు ఉన్నారు.

నందిగాం: బెజ్జిపల్లి, పోలవరం గ్రామాల్లో సదస్సులు జరిగాయి. ప్రభుత్వం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ సోమేశ్వరరావు అన్నారు. బెజ్జిపల్లిలో గ్రామస్తులు సూదికొండ నుంచి ఊరచెరువు వరకు ఉన్న సుమారు 70 లింకుల కాలువ అక్రమణకు గురైందని స్థానికులు తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో కాలువను, రికార్డులను పరిశీలించారు. ఆర్ఐ సింహాచలం ఉన్నారు.

ఇచ్ఛాపురం: పురపాలక సంఘం పరిధిలోని పురుషో త్తపురంలో రెవెన్యూ సదస్సు జరిగింది. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పద్మావతి, తహసీల్దార్ వెంకటరావు పాల్గొన్నారు. పట్టాదారు పాస్‌పుస్తకాల్లో తప్పులు దొర్లుతున్నాయని.. వాటిని సరిచేయాలని వార్డు ప్రజలు కోరారు.



నేత్రపర్వంగా..

శ్రీమద్భాగవత సప్త సప్తాహం సందర్భంగా శుక్రవారం టెక్కలిలోని లక్ష్మీనృసింహస్వామి ఆలయంలో వేంకటేశ్వర గీతా భక్త మండలి ఆధ్వర్యంలో నేత్రపర్వంగా వేంకటేశ్వరుని కల్యాణాన్ని శుక్రవారం నిర్వహించారు. ఆలయ పండితుడు వేంకటరమణార్యుల ఆధ్వర్యంలో అలివేలు మంగమ్మ సమేత వేంకటేశ్వరస్వామి కల్యాణం ఘనంగా నిర్వహించగా భక్తులంతా ఈ సుందర ఘట్టాన్ని కనులారా తిలకించారు.

–టెక్కలి



విగ్రహ ప్రతిష్ట..

పలాస మండలం గొల్లమాకన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణంలో సరస్వతిదేవి విగ్రహావిష్కరణ శుక్రవారం జరిగింది. గ్రామానికి చెందిన కోరాడ గంగయ్య కుటుంబ ఆర్థికసాయంతో ఏర్పాటు చేసిన గ్రామస్తులు, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయుల సమక్షంలో ఆవిష్కరించారు. దాత కుటుంబీకులు కోరాడ ఆనందరావు, కోరాడ ధనరాజు, సర్పంచ్ సైని దేశయ్య, పెద్దలు రాపాక చిన్నారావు, రాపాక పురుషోత్తం, కుత్తుం వినోద్‌కుమార్, కోరాడ లింగమూర్తి పాల్గొన్నారు.

–కాశీబుగ్గ



బాలిక విద్యతోనే అభివృద్ధి

బాలికా విద్యతోనే కుటుంబాలు అభివృద్ధి చెందుతాయని వ్యక్తిత్వ వికాస నిపుణులు రాంబుడ్డి గణపతి అన్నారు. సోంపేట మండలం బారువ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాగృతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బాలికా విద్య, బాల్య వివాహాలతో కలుగు నష్టాలపై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. అమ్మాయిలు ఉన్నత చదువులు చదివి, ఉద్యోగాలు చేస్తూ ఆర్థిక స్వావలంబన సాధించటం ద్వారా తమ కుటుంబాలను అభివృద్ధి పథంలో నడపగలరన్నారు. వైస్ ప్రిన్సిపాల్ రామకృష్ణ, అధ్యాపకులు టి.రాజేంద్ర ప్రసాద్, పి.స్నేహలత, బి.రాంబాబు ఉన్నారు.

–సోంపేట



సస్యరక్షణపై అవగాహన

కొబ్బరి పంట సాగులో సస్యరక్షణ చర్యలు చేపడితే అధిక దిగుబడులు సాధ్యమని ఆమదాలవలస కేవీకే ఉద్యానవన శాఖా శాస్త్రవేత్తలు అనూష, హరికుమార్ అన్నారు. అమలపాడులో కొబ్బరి అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉద్యాన శాఖాధికారుల సహకారంతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కొబ్బరి సాగులో రైతులు ఎదుర్కొంటున్న పురుగులు, తెగుళ్ల నివారణ, సస్యరక్షణ చర్యలపై అవగాహన కలిప్పించారు. కొబ్బరి అభివృద్ధి సంస్థ ఫీల్డ్ ఆఫీసర్ కిరణ్, సురేష్, ఉద్యానవన శాఖాధికారులు కె.కిరణ్ వాణి, సీహెచ్ శంకర్ దాసు ఉన్నారు.

–వజ్రపుకొత్తూరు రూరల్

అంబేడ్కర్ ఆశయాలు కొనసాగిద్దాం

ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయాలను కొనసాగించాలని వక్తలు అన్నారు. అంబేడ్కర్ వర్ధంతిని పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ సంఘాల ప్రతినిధులు ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అంబేడ్కర్ సేవలను కొనియాడారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు.



కవిటి: కొత్తపుట్టుగలో అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ నర్తు రామారావు



టెక్కలిలో దాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ ఇన్‌చార్జి పేరాడ తిలక్, నాయకులు



టెక్కలిలో బీఆర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద వర్ధంతి నిర్వహిస్తున్న దళిత సంఘాల నాయకులు



ఇచ్ఛాపురం రూరల్: కె.శాసనాం హైస్కూల్లో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీపీ బోర పుష్ప, ఉపాధ్యాయులు



సోంపేట: బెంకలి పాఠశాల వద్ద అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న తహసీల్దార్ బి.అప్పలస్వామి



కంచిలి: బూరగాంలో రాజ్యాంగ నిర్మాతకు నివాళులర్పిస్తున్న తహసీల్దార్ ఎన్.రమేష్‌కుమార్



టెక్కలి మండలం చాకిపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు



నందిగాం: అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న జెడ్పీటీసీ మాజీ సభ్యుడు కురమాన బాలకృష్ణ తదితరులు



కంచిలిలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి తదితరులు



వజ్రపుకొత్తూరు: కంబలరాయుడుపేటలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న నాయకులు, సచివాలయ ఉద్యోగులు



కాశీబుగ్గ: మందసలో అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న స్థానిక నాయకులు



కాశీబుగ్గ: అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష



కోటబొమ్మాళిలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న ప్రజాప్రతినిధులు, దళిత సంఘాల నాయకులు



కాశీబుగ్గ: రైల్వే ఇందిరాకాలనీలో అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న వామపక్ష పార్టీల నాయకులు



కాశీబుగ్గ: హరిజనవీధిలో అంబేడ్కర్ విగ్రహావిష్కరణలో స్థానికులు

సంక్షిప్తంగా...

పాఠశాల అదనపు భవనాలు ప్రారంభం

కాశీబుగ్గ: జిల్లా స్థాయిలో మందస మండలం సొండిపూడి హైస్కూల్‌కి ప్రత్యేకమైన గుర్తింపు ఉందని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. రూ.85 లక్షలతో నిర్మించిన పాఠశాల అదనపు భవనాలను శుక్రవారం ప్రారంభించి మాట్లాడారు. హెచ్‌ఎం బి.సుందర్ సాల్మన్, ఎంపీడీవో పైల సూర్యనారాయణ, ఎంఈవో ఎం.లక్ష్మణరావు, సర్పంచ్ సీహెచ్ నలినీ పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

వజ్రపుకొత్తూరు రూరల్: ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రతీ ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ బి.నీహార్ అన్నారు. బాతుపురంలో సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.

ఇచ్ఛాపురం: స్థానిక హరిజనవీధిలో పట్టణ పోలీసుల ఆధ్వర్యంలో సైబర్‌నేరాల పట్ల అవగాహన సదస్సు నిర్వహించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, సైబర్ నేరాలకు గురికాకుండా జాగ్రత్తలు వహించాలని పట్టణ ఎస్ఐ చిన్నంనాయుడు వివరించారు.

పల్లెల అభివృద్ధే లక్ష్యం

పలాస: పల్లెల్లో సుస్థిర అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని పలాస, వజ్రపుకొత్తూరు ఎంపీడీవోలు కె.వసంతకుమార్, ఎన్.రమేష్‌నాయుడు అన్నారు. పలాస మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, పంచాయతీ విస్తరణాధికారులు, వ్యవసాయ, ఇంజినీరింగ్ తదితర శాఖల అధికారులకు ఒక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. సామర్లకోట ఈటీసీ వి.ప్రసాద్, ఈవోపీఆర్డీలు మెట్ట వైకుంఠరావు, తిరుమలరావు, శివాజీ పాణిగ్రాహి, ఎస్.రాజారావు, వెంకటక్రిష్ణ పాల్గొన్నారు.

బాబూ జగ్జీవన్ విగ్రహావిష్కరణ

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ 12వవార్డు హరిజన వీధి (అంబేడ్కర్‌నగర్)లో మాజీ ఉపప్రధానమంత్రి, సంఘ సంస్కర్త బాబూ జగ్జీవన్ విగ్రహాన్ని శుక్రవారం ఆవిష్కరించారు. టొక్క చైతన్య, చెరుకుపల్లి నేతాజీ, కోల దానయ్య, టొక్క క్రిష్ణారావు, పోలాకి రాజు, శంభాన గిరిబాబు పాల్గొన్నారు.

వ్యక్తి అరెస్టు

వజ్రపుకొత్తూరు రూరల్: అమలపాడుకి చెందిన ఎస్.సత్యానారాయణ 7 మద్యం సీసాలతో పట్టుబడినట్లు ఎక్సైజ్ సీఐ మల్లికార్జునరావు శుక్రవారం తెలిపారు. కేసు నమోదు చేసి అరెస్టు చేశామన్నారు.

రోడ్డు పనులకు భూమిపూజ

ఇచ్ఛాపురం రూరల్: టి.బరంపురంలోని జరడా రోడ్డు నుంచి స్థానిక ప్రాథమిక పాఠశాల వరకు నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు ఎంపీపీ బోర పుష్ప శుక్రవారం భూమిపూజ చేశారు. సర్పంచ్ కారంగి త్రినాథ్‌రెడ్డి ఉన్నారు.

104 వాహన సిబ్బంది వినతి

సోంపేట: తమ సమస్యలను పరిష్కరించాలని ఇచ్ఛాపురం నియోజక వర్గంలోని 104 వాహన సిబ్బంది కోరారు. ఈ మేరకు జెడ్పీటీసీ సభ్యురాలు తడక యశోద, పలాసపురం సర్పంచ్ తడక జోగారావులను శుక్రవారం కలిసి వినతి పత్రం అందజేశారు.

భగవద్గీత పఠనంతో ఆధ్యాత్మిక చింతన

వజ్రపుకొత్తూరు: త్రైత సిద్ధాంత భగవద్గీత పఠనంతో ఆధ్యాత్మిక చింతన కలుగుతుందని త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞానవేదిక కమిటీ అధ్యక్షుడు ఎం.రామినాయుడు అన్నారు. దేవనల్తాడలో ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు రచించిన త్రైత సిద్ధాంత భగవద్గీత, అనుబంధ ఆధ్యాత్మిక గ్రంథాలపై ప్రచార కార్యక్రమం చేపట్టారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
టెక్కలి / పలాస / ఇచ్ఛాపురం
9010178979
Office mail : sklmadvt@gmail.com